వీధి కుక్కల కట్టడికి కలెక్టర్ ఆదేశం

డీఆర్సీ సెంటర్‌ను సందర్శించి రికార్డులు పరిశీలిస్తున్న కలెక్టర్ జితేష్ వీ పాటిల్

పాల్వంచ, ఆగస్టు 2: వీధి కుక్కల నియంత్రణ (బర్త్ కంట్రోల్) భవన నిర్మాణానికి చర్యలు చేపట్టాలని సంబంధిత అధికారులను కలెక్టర్ జితేష్ వి పాటిల్ ఆదేశించారు. మున్సిపాలిటీలోని శ్రీనివాసకాలనీ మొర్రేడు వాగును ఆనుకుని ఉన్న తడి, పొడి చెత్త సేకరణ(డీఆర్‌సీసీ) కేంద్రాన్ని శుక్రవారం ఆకస్మికంగా పరిశీలించారు. వీధి కుక్కల సంతానోత్పత్తి నియంత్రించాలని ఆదేశించారు. మున్సిపల్ ఇన్‌చార్జ్ కమిషనర్, డీఈ స్వరూపరాణి, తహసీల్దార్ వివేక్, శానిటరీ ఇన్‌స్పెక్టర్ లక్ష్మణరావు, టీపీవో సత్యనారాయణ, ఎన్విరాన్‌మెంట్ ఆఫీసర్ ఫరీద్ తదితరులు పాల్గొన్నారు.

అమ్మవారికి సారె సమర్పించిన ఆలయ ఈవో

అమ్మవారికి సారె తీసుకెళ్తున్న ఈవో రమాదేవి

బూర్గంపహాడ్, ఆగస్టు 2: ఇంద్రకీలాద్రిగా పిలవబడే శ్రీదుర్గామల్లేశ్వరస్వామి దేవస్థానం లో ఆషాఢ మాసం సందర్భం గా దేవస్థానంలో అమ్మవారికి భద్రాచలం సీతారామచంద్రస్వామి దేవస్థానం ఈవో రమాదేవి శుక్రవారం సారెను సమర్పించారు. ఆమె కు అర్చకులు స్వాగతం పలికారు. ఆలయ వేదపండితులు ఈవోకు వేదాశీర్వచనం అందించి దుర్గమ్మ ఆలయ ఈవో కేఎస్ రామారావు అమ్మవారి శేషవస్త్రం, ప్రసాదాలు, చిత్రపటం అందజేశారు.

అన్నదానానికి రూ.లక్ష వితరణ

బూర్గంపహాడ్, ఆగస్టు 2: భద్రాచలం దేవస్థానంలో భక్తుల అన్నదానానికి ఏపీలో ని కృష్ణా జిల్లా విజయవాడకు చెందిన యర్రెడి పిచ్చిరెడ్డి రూ.లక్షను ఆలయ అధికారులకు శుక్రవారం అందజేశా రు. అనంతరం దాత పిచ్చిరె డ్డి, కుటుంబ సభ్యులకు అర్చకులు ప్రత్యేక పూజలు నిర్వహించి ప్రసాదవితరణ చేశారు. ఆలయ అధికారులు, అర్చకులు పాల్గొన్నారు.

కిన్నెరసాని నుంచి నీటి విడుదల

పాల్వంచ రూరల్, ఆగస్టు 2: కిన్నెరసాని ప్రాజెక్టు నుంచి శుక్రవారం రాత్రి 5,000 క్యూసెక్కుల నీటిని అధికారులు విడుదల చేశారు. ఎగువ నుంచి ప్రాజెక్టులోకి 2,700 క్యూసెక్కుల వరద నీరు చేరింది. పూర్తి స్థాయి నీటి మట్టం 407 అడుగులకుగాను 404.3కు నీరు చేరింది. డ్యామ్ సైట్ అధికారులు ఒక గేటు ద్వారా 5,000 క్యూసెక్కుల నీటిని విడుదల చేశారు.

'ఇంటింటా ఇన్నోవేటర్' గడువు పొడిగింపు

కొత్తగూడెం ఎడ్యుకేషన్, ఆగస్టు 1: ఇంటింటా ఇన్నోవేటర్ ఆవిష్కరణలకు దరఖాస్తు చేసేందుకు గడువును ఈ నెల 3 నుంచి 10వ తేదీ వరకు పొడిగించినట్లు కలెక్టర్ జితేష్ వి పాటిల్ ఒక ప్రకటనలో తెలిపారు. దరఖాస్తులను 91006 78543 సెల్ నంబర్‌కు వాట్సాప్ ద్వారా పంపాలని పేర్కొన్నారు.

ఆర్టీసీ డిపోలో వనమహోత్సవం

బూర్గంపహాడ్, ఆగస్టు 2: భద్రాచలం ఆర్టీసీ డిపో ఆవరణలో ఆర్టీసీ డిపో మేనేజర్ తిరుపతి, ఉద్యోగులు, సిబ్బందితో కలిసి శుక్రవారం మొక్కలు నాటారు. ప్రతిఒక్కరూ చెట్లను నాటడం అలవాటు చేసుకోవాలని డీఎం అన్నారు. కార్యక్రమంలో మెకానికల్ ఇంజినీర్ చక్రవర్తి, వెంకటేశ్వర్లు, సూపర్‌వైజర్లు, ఉద్యోగులు పాల్గొన్నారు.

సాయినగర్‌కాలనీలో ముత్యాలమ్మ సంబురాలు

చర్ల, ఆగస్టు 2: మండలంలోని సాయినగర్ కాలనీలో గల శ్రీముత్యాలమ్మ అమ్మవారిక సంబురాలు ఆలయ కమిటీ సభ్యులు శుక్రవారం నిర్వహించారు. మహిళలు మేళతాళాలతో ఊరేగింపుగా వెళ్లి అమ్మవారికి బోనలు సమర్పించి మొక్కులు చెల్లించారు. ఆలయ అర్చకుడు చిట్టిమల్ల రాజేశ్వరరావు, ఉత్సవ నిర్వాహక కమిటీ సభ్యులు భక్తులు పాల్గొన్నారు.

మనరాష్ట్రం మనపత్రిక
నమస్తే తెలంగాణ క్లాసిఫైడ్స్ Classifieds
WANTED
★హరేకృష్ణ హోంకేర్ హైదరాబాద్ నందు వృద్ధులను, పేషెంట్స్‌ను చూసుకొనుటకు వర్కర్స్, నర్సులు కావలెను. ఉచిత వసతి, భోజనం. జీతం: 16K to 18K, ఏజెంట్ కమీషన్ 6K. Ph: 9640258899 / 9640468899.
NT-325779-All
గమనిక
క్లాసిఫైడ్ ప్రకటనలకు ప్రతిస్పందించే ముందు తగిన రీతిలో క్షుణ్ణంగా విచారించ కోవలసిందిగా పాఠకులకు సూచించడమైనది. ప్రకటనదారు చెబుతున్న లేదా చేసుకుంటున్న క్లెయిములతో నమస్తే తెలంగాణ పత్రికకు ఏ విధమైన సంబంధం లేదు. బ్యాంక్ అకౌంట్ల ద్వారా డబ్బులు ట్రాన్స్‌ఫర్ / డిపాజిట్ చేయవద్దు. పాఠకులు ఈ విషయాన్ని గమనించగలరు.

వ్యవసాయ కూలీలకు కూలీ రేట్లు పెంచాలి

సారపాక, ఆగస్టు 2: పెరుగుతున్న ధరలకు అనుగుణంగా వ్యవసాయ కూలీలకు కూలీ రేట్లను పెంచాలని, కనీస వేతనంగా రూ.600 ఇవ్వాలని వ్యవసాయ కార్మిక సంఘం జిల్లా ఉపాధ్యక్షుడు బత్తుల వెంకటేశ్వర్లు కేంద్ర, రాష్ట్ర ప్రభుత్వాలను కోరారు. శుక్రవారం మండల కేంద్రంలోని పాండవులబస్తీ లో జరిగిన కార్యక్రమంలో ఆయన మాట్లాడారు. పెరుగుతున్న ధరలను నియంత్రించాలని, రేషన్ షాపుల ద్వారా కేరళ ప్రభుత్వం ఇస్తున్నట్లు 14 రకాల సరుకులు ఇవ్వాలని, పెండింగ్ ఉపాధిహామీ డబ్బులను ఉపాధి కార్మికులకు చెల్లించాలన్నారు. కార్యక్రమంలో ఉమాలలిత, సాయికుమార్, సాంబయ్య, పుట్టి కృష్ణ, ఆదెమ్మ, పుల్లయ్య, రమణమ్మ, వీరాస్వామి, శ్రీనివాస్ తదితరులు పాల్గొన్నారు.

ANUBOSE INSTITUTE OF TECHNOLOGY FOR WOMENS
K.S.P. ROAD, PALVANCHA - 507115
(Approved by AICTE, New Delhi, Affiliated to JNTUH, Hyderabad)
www.abit.ac.in, Mobile: 9246907407
ADMISSION NOTIFICATION
FOR 1st YEAR B. TECH MANGEMENT QUOTA (Category – B Seats)
Applications are invited for Management (Category – B) seats for the academic Year 2024-25

Course	CIVIL	CSE	CSE (AI&ML)	CSE	ECE	EEE
Total Intake	60	120	120	60	90	60
Management Quota (Category-B) seats	18	36	36	18	27	18

Application Form & Instructions to Candidates are available on Institute Website **www.abit.ac.in.** Candidates are required to apply online and offline for Category – B Seats. The applications fee for Registration is Rs. 500/- and Tuition Fee 95000/-. Registration fee should be paid through online are cash payment at the Office. Seats will be filled as per the Guidelines of Telangana State Council of Higher Education. The last date to apply is 20-08-2024 by 5:00 PM. Please visit **www.abit.ac.in** for more details. For further information. Please contact Admission Section, ABIT on Phone: 9246907407 or e-mail to **abitadmissions@gmail.com.**
Date:02-08-2024 Sd/- PRINCIPAL

మనరాష్ట్రం మనపత్రిక
నమస్తే తెలంగాణ
నమస్తే తెలంగాణ దినపత్రికలో చందా కొరకై మరియు పత్రికా పంపిణీలో ఏమైన సమస్యలు ఉంటే సంప్రదించగలరు
సెల్ : 9182777073
నమస్తే తెలంగాణ దినపత్రికలో అన్ని రకాల ప్రకటనలు (అడ్వర్టైజ్‌మెంట్స్) కొరకు సంప్రదించగలరు
సెల్ : 9182777616

విద్యార్థులకు మెనూ ప్రకారమే ఆహారాన్ని అందించాలి

ఐటీడీఏ పీవో బీ రాహుల్

విద్యార్థులతో మాట్లాడుతున్న ఐటీడీఏ పీవో బీ రాహుల్

పినపాక, ఆగస్టు 2: గిరిజన సంక్షేమ శాఖ ఆశ్రమ పాఠశాలల్లో విద్యనభ్యసిస్తున్న విద్యార్థులకు మెనూ ప్రకారమే ఆహారాన్ని అందించి నాణ్యమైన విద్యను బోధించాలని ఐటీడీఏ పీవో బీ రాహుల్ ఉపాధ్యాయులను ఆదేశించారు. శుక్రవారం మండలంలోని ఎల్చిరెడ్డిపల్లి గిరిజన బాలికల ఆశ్రమ పాఠశాలను సందర్శించారు. పాఠశాలలోని డార్మెటరీ బ్లాక్, కిచెన్ షెడ్, స్టాక్ రూం, కూరగాయలను, టాయిలెట్లను పరిశీలించారు. టాయిలెట్లు అపరిశుభ్రంగా ఉండటంతో సిబ్బందిపై ఆగ్రహం వ్యక్తం చేసి వెంటనే టాయిలెట్లను శుభ్రపరచాలని ఆదేశించారు. విద్యార్థులకు వండుతున్న ఆహారాన్ని పరిశీలించి మెనూ ప్రకారం పెడుతున్నారా అని విద్యార్థులను అడిగి తెలుసుకున్నారు. అనంతరం ఆయన విద్యార్థులు, ఉపాధ్యాయులతో విడివిడిగా మాట్లాడారు. ఉపాధ్యాయులు విద్యార్థుల ఆరోగ్య స్థితిగతులను ఎప్పుడికప్పుడు తెలుసుకోవాలని, నీరసంగా ఉన్న విద్యార్థులకు వైద్యపరీక్షలు చేయించి మందులు వాడేలా చూడాలన్నారు. రాత్రిపూట విద్యార్థులు బయటికి రాకుండా చూడాలన్నారు. 10వ తరగతి విద్యార్థులకు గణిత సబ్జెక్ట్ బోధిస్తున్న అంశాలను ఆయన పరిశీలించారు. హెచ్ఎంలు, వార్డెన్లు, టీచర్లు అందరూ స్థానికంగా ఉండాలని ఆదేశించారు. కార్యక్రమంలో ఉపాధ్యాయులు ఉదయ్‌కిరణ్, భానుప్రియ పాల్గొన్నారు.

సీనియర్ న్యాయవాదికి నివాళి

కొత్తగూడెం టౌన్, ఆగస్టు 2: సీనియర్ న్యాయవాది వట్టికొండ సురేష్‌బాబు మృతి చెందారు. మృతదేహాన్ని జిల్లా ప్రధాన న్యాయమూర్తి పాటిల్ వసంత్, ప్రిన్సిపల్ సీనియర్ సివిల్ జడ్జి గొల్లపూడి భానుమతి, రెండవ అదనపు జ్యుడీషియల్ ఫస్ట్‌క్లాస్ మెజిస్ట్రేట్ సాయిశ్రీ, మూడవ అదనపు జ్యుడీషియల్ ఫస్ట్‌క్లాస్ మెజిస్ట్రేట్ శివనాయక్, బార్ అసోసియేషన్ అధ్యక్షుడు లక్కినేని సత్యనారాయణ, పీపీ పోసాని రాధాకృష్ణమూర్తి, స్పెషల్ పబ్లిక్ ప్రాసిక్యూటర్స్ రావి విజయ్‌కుమార్, వెలగల నాగిరెడ్డి, ఏపీపీ పలివెల గణేష్‌బాబు, మాజీ ఎమ్మెల్యే, పువ్వాడ నాగేశ్వరరావు సందర్శించి నివాళులర్పించారు.

ఎస్సీ వర్గీకరణ విజయోత్సవ ర్యాలీ

టేకులపల్లి, ఆగస్టు 2: టేకులపల్లిలో శుక్రవారం ఎస్సీ వర్గీకరణ విజయోత్సవ ర్యాలీని ఎంఆర్‌పీఎస్ నిర్వహించింది. నాయకులు మెంతిని ప్రభాకర్, నల్లగట్ల వెంకన్న, చంగల గురునాథం, జినికి ఇస్తారి, మోహన్‌రావు, శంకర్ తదితరులు పాల్గొన్నారు.

ఇల్లెందు రూరల్‌లో..

ఇల్లెందు రూరల్, ఆగస్టు 2: ఎస్సీ వర్గీకరణపై తీర్పును హర్షిస్తూ బీఆర్ఎస్ నాయకులు నెమలి ధనలక్ష్మి, ఎంఆర్‌పీఎస్ నాయకుడు ఆదూరి రవి శుక్రవారం ఇల్లెందులో అంబేద్కర్ విగ్రహానికి పూలమాలలు వేశారు. నాయకులు గిన్నారపు రాజేష్, ముత్యాల శ్రీను, నిఖిల్, హరికృష్ణ, ఉపేందర్, శ్రీరామ్, చిన్నారి తదితరులు పాల్గొన్నారు.

తాగునీటి సరఫరాకు అంతరాయం

బూర్గంపహాడ్, ఆగస్టు 2: భద్రాచలం పట్టణంలో శని, ఆదివారాల్లో తాగునీటి సరఫరాకు అంతరాయం ఏర్పడుతుందని మిషన్ భగీరథ ఏఈ శ్రీనివాస్ శుక్రవారం ఒక ప్రకటనలో తెలిపారు. గోదావరి వరద కారణంగా నీటిలో మురుగు హెచ్చుస్థాయిలో ఉండటం వల్ల పాండవుల గుట్ట ఫ్లాక్యులేటర్, ఫిల్టర్ బెడ్ మరమ్మతుల కారణంగా ఈ రెండు రోజుల పాటు తాగునీటి సరఫరాకు అంతరాయం ఉంటుందన్నారు.

కరపత్రాల ఆవిష్కరణ

టేకులపల్లి, ఆగస్టు 2: టేకులపల్లి, ఆగస్టు 2: మండలంలోని బోడు గ్రామంలో ఈ నెల 9న కుమ్రం భీమ్ విగ్రాహావిష్కరణ, సభ జరగనున్నాయి. ఈ కార్యక్రమాల ప్రచార కరపత్రాలను ఆదివాసీ నాయకులు కల్తీ సత్యనారాయణ, కుంజ సీతయ్య, కుంజ శివ, పూన్నెం లక్ష్మీనారాయణ, తాటి రాములు శుక్రవారం ఆవిష్కరించారు.

బ్యాగులు, పుస్తకాలు పంపిణీ

కరకగూడెం, ఆగస్టు 2: మండలంలోని పద్మాపురం గ్రామంలోని అంగన్‌వాడీ కేంద్రం, మొగిలితోగు, నీతాద్రిపేట వలస ఆదివాసీ చిన్నారులకు ప్రాణిక్ హీలింగ్ ఫౌండేషన్ ఆధ్వర్యంలో పుస్తకాలు, బ్యాగులు ఎస్సై రాజేందర్ ద్వారా ఆసంస్థ సభ్యులు షేక్ సోంద్‌పాషా అందజేశారు. కార్యక్రమంలో ఆసంస్థ సభ్యులు పాల్గొన్నారు.

విద్యార్థినులకు అభినందన

పాల్వంచ, ఆగస్టు 2: గత నెల 21న హైదరాబాద్‌లో జరిగిన మొదటి ఇంటర్నేషనల్ మార్షల్ ఆర్ట్స్ చాంపియన్‌షిప్ పోటీల్లో స్థానిక కాంట్రాక్టర్స్ కాలనీలోని శ్రీచైతన్య స్కూల్ విద్యార్థినులు ప్రణవి, లోహిత ప్రతిభ చాటారు. వారిని శుక్రవారం ఎస్సై రాఘవయ్య, కరాటే మాస్టర్లు మరియమ్మ, రాము, పాఠశాల చైర్మన్ శ్రీధర్, డైరెక్టర్ శ్రీవిద్య, ఏజీఎం జయప్రకాష్, ప్రిన్సిపాల్ ఇస్మాయిల్, ఉపాధ్యాయులు అభినందించారు.

గిరిజనేతరుల రుణాలను మాఫీ చేయాలి

తహసీల్దార్‌కు వినతి పత్రం అందజేస్తున్న ఎంపీపీ

ఆళ్లపల్లి, ఆగస్టు 2: మండలంలోని ఆళ్లపల్లి, మర్కోడు గ్రామాల్లో గిరిజనేతర రైతులు పహాణీలపై తీసుకున్న రుణాలను మాఫీ చేయాలని ఎంపీపీ కొండ్రు మంజుభార్గవి, వైస్ ఎంపీపీ రేసు ఎల్లయ్య అన్నారు. శుక్రవారం ఆళ్లపల్లిలో రైతులతో కలిసి ర్యాలీ నిర్వహించి తహసీల్దార్ కార్యాలయం వద్ద ధర్నా చేపట్టారు.అనంతరం తహసీల్దార్ శంకుతలకు చేయాలని వినతి పత్రం అందించారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ...మ్యానువల్ పహాణీలు ఉన్న గిరిజనేతర రైతులకు గత ప్రభుత్వాలు రుణమాఫీ చేశాయన్నారు.కాంగ్రెస్ ప్రభుత్వం మ్యానువల్ పహాణీలు ఉన్న గిరిజనేతర రైతులకు రుణమాఫీ చేయడం లేదని పేర్కొన్నారు.కార్యక్రమంలో కో-అప్షన్ సభ్యులు రహీం, వెంకటేశ్వర్లు, బాబు, జనార్ధన్, కనకచారి, రేష్మ, అమ్మని, ఉప్పలయ్య, యాదగిరి, యుగంధర్ పాల్గొన్నారు.

అనుమతులు లేకుండా వైద్యం చేస్తే కఠిన చర్యలు

ల్యాబ్‌లోని రిజిస్టర్‌ను పరిశీలిస్తున్న జిల్లా వైద్య ఆరోగ్యశాఖ ప్రోగ్రాం అధికారి చైతన్య

బూర్గంపహాడ్, ఆగస్టు 2: అనుమతులు లేకుండా వైద్యం చేస్తే కఠినచర్యలు తీసుకుంటామని జిల్లా వైద్య ఆరోగ్యశాఖ ప్రోగ్రాం అధికారి, ఎంహెచ్ఎన్ పీ చైతన్య, డిప్యూటీ డెమో మోహినుద్దీన్ హెచ్చరించారు. శుక్రవారం భద్రాచలంలోని ప్రైవేటు ఆస్పత్రులు, రక్తపరీక్షా కేంద్రాలు, స్కానింగ్ సెంటర్లను తనిఖీ చేశారు. చట్టప్రకారం అనుమతులు లేకపోతే అలాంటి వాటిని సీజ్ చేస్తామన్నారు. అల్ట్రాసౌండ్ స్కానింగ్ సెంటర్‌ను తనిఖీ చేసి రికార్డులు సక్రమంగా నిర్వహించాలని అన్నారు. లింగ నిర్ధారణ పరీక్షలు చేస్తే కఠినచర్యలు తప్పవని హెచ్చరించారు.

తల్లిపాల ప్రాముఖ్యతపై అవగాహన ర్యాలీ

మణుగూరు టౌన్: మాట్లాడుతున్న సీడీపీవో జయలక్ష్మి

ఆళ్లపల్లి: మర్కోడు ర్యాలీలో సూపర్‌వైజర్, అంగన్‌వాడీలు

ఆళ్లపల్లి, ఆగస్టు 2: మండలంలోని మర్కోడు గ్రామం అంబేద్కర్ కాలనీలో శుక్రవారం సూపర్ వైజర్ విజయకుమారి ఆధ్వర్యంలో తల్లిపాల ప్రాముఖ్యతపై అవగాహన ర్యాలీ నిర్వహించారు. కార్యక్రమంలో అంగన్‌వాడీ టీచర్లు సుభద్ర, జయశ్రీ, విజయ, శిరీష, జయచిత్ర, లీలావతి, పద్మ, కోటమ్మ పాల్గొన్నారు.

ఆరు నెలల వరకు తల్లిపాలే శ్రేష్ఠం

మణుగూరు టౌన్, ఆగస్టు 2: శిశువు పుట్టిన నుంచి ఆరు నెలల వరకు తల్లిపాలే శ్రేష్ఠమని ఐసీడీఎస్ సీడీపీవో జయలక్ష్మి అన్నారు. శుక్రవారం తల్లిపాల వారోత్సవాల సందర్భంగా 100 పడకల ఆస్పత్రితో పాటు పలు ప్రైవేట్ ఆస్పత్రుల్లో నవజాత శిశువుల తల్లులను సందర్శించి వారికి తల్లిపాల ప్రాముఖ్యతపై అవగాహన కల్పించారు. ఆరు నెలల వరకు తల్లిపాలే పట్టించాలన్నారు. కార్యక్రమంలో సూపర్‌వైజర్ సుశీల, హైమావతి, మణుగూరు, సమితి సింగారం సెక్టార్ టీచర్లు, స్టాఫ్ నర్సులు పాల్గొన్నారు.

తల్లి పాల వారోత్సవాలు

అశ్వారావుపేట రూరల్/పాల్వంచ/ ఇల్లెందు రూరల్, ఆగస్టు 2: తల్లి పాల వారోత్సవాలు శుక్రవారం కొనసాగాయి. అశ్వారావుపేట మండలంలో సీడీపీవో రోజారాణి, సూపర్‌వైజర్ సౌజన్య, అంగన్‌వాడీ టీచర్లు పి.సత్యవతి, వాణి, శ్రీనివాసమ్మ, జగదా, ఏఎన్ఎం విజయలక్ష్మి, ఆశాలు తిరుపతమ్మ, నాగమణి; పాల్వంచలో సూపర్‌వైజర్ దీపిక, పోషణ్ అభియాన్ సభ్యులు సంపత్, రాము, సోనీ; ఇల్లెందులో సూపర్‌వైజర్ జె.జ్యోతి, అంగన్‌వాడీ టీచర్లు టి.నర్సమ్మ, టి.అరుణ, ఆర్.మల్లేశ్వరి, పద్మ, సారయ్య, నీరజ; టేకులపల్లి మండలంలో సూపర్‌వైజర్లు కె.అనురాధ, లక్ష్మి, నిర్మల తదితరులు పాల్గొన్నారు.

పల్లెల్లో వైద్య శిబిరాలు

అన్నపురెడ్డిపల్లి, ఆగస్టు 2: అన్నపురెడ్డిపల్లి మండలంలోని జానకీపురంలో శుక్రవారం వైద్య శిబిరాన్ని వైద్యాధికారి డాక్టర్ ప్రియాంక నిర్వహించారు. జ్వర పీడితులను పరీక్షించి మందులు ఇచ్చారు. వైద్య సిబ్బంది గ్రామంలో ఫీవర్ సర్వే చేపట్టారు.

చండ్రుగొండలో..

చండ్రుగొండ, ఆగస్టు 2: మండలంలోని మద్దుకూరు గ్రామంలో శుక్రవారం వైద్య శిబిరాన్ని ఎర్రగుంట ప్రభుత్వ ఆసుపత్రి డాక్టర్ ప్రియాంక నిర్వహించారు. సీజనల్ జ్వరాలపై వైద్య సిబ్బంది ఇంటింటి సర్వే చేపట్టారు.

నాగారంలో...

గుండాల, ఆగస్టు 2: మండలంలోని నాగారంలో పీహెచ్‌సీ వైద్యాధికారి ఆధ్వర్యంలో శుక్రవారం వైద్యశిబిరం ఏర్పాటుచేశారు. మండల కేంద్రంలోని ప్రైవేట్ ల్యాబ్‌ను తనిఖీ చేసి రక్తపరీక్షల ధరలను బోర్డుపై పొందుపర్చాలని సూచించారు. రోగుల వద్ద అధిక ధరలు తీసుకున్నట్లుగా తమ దృష్టికి వస్తే ల్యాబ్‌ను సీజ్ చేస్తామని హెచ్చరించారు. అనంతరం పీహెచ్‌సీలో మండలంలోని ఆర్ఎంపీలతో ప్రత్యేక సమావేశం నిర్వహించారు. కార్యక్రమంలో ఎంటీఎస్ సత్యం, ఎల్‌టీ రమేశ్, ఏఎన్ఎమ్ భువనేశ్వరి, హెల్త్ అసిస్టెంట్ వీరరాఘవు పాల్గొన్నారు.

విద్యుత్‌శాఖ ఆధ్వర్యంలో పొలంబాట

దుమ్ముగూడెం, ఆగస్టు 2: మండలంలోని సీతారాంపురంలో విద్యుత్‌శాఖ ఆధ్వర్యంలో ఏఈ మోహన్‌రెడ్డి, లైన్‌మెన్ వెంకటేశ్వర్లు, జేఎల్ఎం రాంచందర్ రైతులతో కలిసి శుక్రవారం పొలంబాట నిర్వహించారు. సీతారాంపురం రైతులు ఒరిగిపోయిన కరెంటు స్తంభాలు నిలబెట్టడం, లూజు వైర్లను లాగడం, ట్రాన్స్‌ఫార్మర్ల వద్ద తీగలు, చెట్లు తొలగించారు. అనంతరం రైతులతో ఏఈ సమావేశం నిర్వహించి ఆటోస్టార్టర్‌లు తీసి కెపాసిటర్లు అమర్చుకోవాలని సూచించారు. కార్యక్రమంలో విద్యుత్ సిబ్బంది, రైతులు పాల్గొన్నారు.

బీసీలను మోసం చేస్తున్న కాంగ్రెస్

సారపాక, ఆగస్టు 2: కులగణన చేయకుండా, బీసీలకు 42శాతం రిజర్వేషన్ కల్పించకుండా కాంగ్రెస్ ప్రభుత్వం బీసీలను మోసం చేయాలని చూస్తోందని, మరో ఉద్యమానికి బీసీలు సిద్ధమవ్వాలని బీసీ సంఘం జిల్లా అధ్యక్షుడు మహంకాళి రామారావు పిలుపునిచ్చారు. శుక్రవారం సారపాకలోని సంఘ కార్యాలయంలో ఏర్పాటు చేసిన సమావేశంలో ఆయన మాట్లాడారు. సమావేశంలో జిల్లా కార్యదర్శి బెజ్జంకి కనకాచారి, నాయకులు గోవిందు, వెంకటేశ్వర్లు తదితరులు పాల్గొన్నారు.

పచ్చదనం-పరిశుభ్రత

లక్ష్మీదేవిపల్లి/పాల్వంచ రూరల్, ఆగస్టు 2: మండలంలోని చాతకొండ ప్రభుత్వ ఉన్నత పాఠశాలలో శుక్రవారం 'పచ్చదనం-పరిశుభ్రత' కార్యక్రమాన్ని 6వ బెటాలియన్ సిబ్బంది శుక్రవారం నిర్వహించారు. కమాండెంట్ డి.శివప్రసాద్‌రెడ్డి, హెచ్ఎం కృష్ణయ్య, జిల్లా సైన్స్ ఆఫీసర్ చలపతిరాజు, అసిస్టెంట్ కమాండెంట్ అబ్దుల్ రషీద్, ఆర్ఐలు శ్రీరాం బ్రహ్మం, జి.రామారావు, ఉదయ్ పాల్గొన్నారు. 'పచ్చదనం-పరిశుభ్రత' నిర్వహణపై ఎంపీడీవో విజయభాస్కర్ రెడ్డి శుక్రవారం మండల పరిషత్ కార్యాలయంలో అధికారులు, పంచాయతీ కార్యదర్శులు, ఈజీఎస్ సిబ్బందితో సమీక్షా సమావేశాన్ని నిర్వహించారు. ఎంపీవో నారాయణ, ఏవో శంకర్, ఏపీవో రంగా, ఏపీఎం రాంబాబు, ఈసీ పుల్లయ్య తదితరులు పాల్గొన్నారు.

ఆస్పత్రికి అనాథ తరలింపు

లక్ష్మీదేవిపల్లి, ఆగస్టు 2: మండలంలోని లోతువాగు పంచాయతీ వద్ద జాతీయ రహదారి పక్కన మూడు రోజుల నుంచి మతి స్థిమితం సరిగ్గా లేని వృద్ధ మహిళ ఉంటున్నది. ఈ విషయాన్ని స్థానికులు లక్ష్మీదేవిపల్లి ఎస్సై రమణారెడ్డికి తెలిపారు. ఆయన ఆమెను 108 సాయంతో స్థానిక ప్రభుత్వ ఆస్పత్రిలో చేర్పించారు.

పారిశుధ్యం మెరుగుపడాలి

అన్నపురెడ్డిపల్లి, ఆగస్టు 2: గ్రామాల్లో పారిశుధ్యం మెరుగుపడాలని ఎంపీడీవో మహాలక్ష్మి అన్నారు. మండల పరిషత్ కార్యాలయంలో శుక్రవారం పంచాయతీ కార్యదర్శులు, ఈజీఎస్ సిబ్బందితో సమావేశమయ్యారు. ఈ నెల 5 నుంచి 9 వరకు 'పచ్చదనం-పరిశుభ్రత' కార్యక్రమం నిర్వహించాలన్నారు.

మోటర్ల వినియోగంపై అవగాహన ఉండాలి

టేకులపల్లి, ఆగస్టు 2: విద్యుత్ మోటర్ల వినియోగంపై రైతులకు అవగాహన ఉండాలని జిల్లా విద్యుత్ శాఖ సూపరింటెండెంట్ ఇంజినీర్ బీకాంసింగ్ అన్నారు. మండలంలోని తొమ్మిదోమైలుతండా గ్రామంలో శుక్రవారం 'రైతు పొలం బాట' కార్యక్రమం నిర్వహించారు. విద్యుత్ మోటర్ల వినియోగం, భద్రతా చర్యలపై అవగాహన కల్పించారు. డీఈ నందయ్య, ఏఈ దేవానాయక్, సబ్ ఇంజినీర్ ప్రసాద్, లైన్‌మెన్ లక్ష్మీనారాయణ, అబ్దుల్లా, పవన్ పాల్గొన్నారు.

కరెంటు పోయింది.. డయాలసిస్ ఆగింది

ఇల్లెందు రూరల్, ఆగస్టు 2: ఇల్లెందు ప్రభుత్వాసుపత్రిలో విద్యుత్ సరఫరా నిలిచిపోవడంతో డయాలసిస్ యూనిట్ పనిచేయలేదు. ఆస్పత్రిని విద్యుత్ శాఖ ఎస్ఈ బికంసింగ్ శుక్రవారం పరిశీలించారు. విద్యుత్ నిలిచిపోవడానికి కారణాలను తెలుసుకునేందుకు ప్రయత్నించారు. డీఈ నందయ్య, ఏడీఈ కోటేశ్వరరావు, ఏఈ రాము పాల్గొన్నారు.

రోళ్లపాడు రిజర్వాయర్‌ను పూర్తి చేయాలి

టేకులపల్లి, ఆగస్టు 2: రోళ్లపాడు రిజర్వాయర్ నిర్మాణాన్ని పూర్తి చేయాలని న్యూడెమోక్రసీ నాయకులు ప్రభుత్వాన్ని కోరారు. మండలంలోని బేతంపూడి పంచాయతీ రోళ్లపాడు చెరువు కాల్వల మరమ్మతు పనులను శుక్రవారం పరిశీలించారు. రోళ్లపాడు రిజర్వాయర్ నిర్మాణాన్ని రాష్ట్ర ప్రభుత్వం విస్మరించిందని విమర్శించారు. భూక్యా హరిజ, భూక్యా నర్సింగ్, రామా, పూన్నెం రామారావు పాల్గొన్నారు.

సమస్యలను పరిష్కరించాలి

చండ్రుగొండ, ఆగస్టు 2: స్థానిక ఎస్సీ బాలుర వసతి గృహాన్ని ఏఐఎస్ఎఫ్ నాయకులు పరిశీలించారు. సమస్యలను తెలుసుకున్నారు. వాటిని పరిష్కరించాలని ప్రభుత్వాన్ని డిమాండ్ చేశారు. గుగులోత్ వంశీ, సాయి, తేజ, బాలాజీ, శివ తదితరులు పాల్గొన్నారు.

వర్గీకరణకు నిరసన

చండ్రుగొండ, ఆగస్టు 2: ఎస్సీ వర్గీకరణపై సుప్రీం కోర్టు తీర్పును వ్యతిరేకిస్తూ మాల మహానాడు నాయకులు శుక్రవారం అంబేద్కర్ కాలనీలో నిరసన తెలిపారు. ఎలమందల లక్ష్మణ్‌రావు, బడుగు శంకర్, తలారి నాగరాజు, దాసరి బాబు, పోతురాజు రాజారావు, రాయి రాజా తదితరులు పాల్గొన్నారు.

తపాలా సేవలపై అవగాహన

చండ్రుగొండ, ఆగస్టు 2: తపాలా సేవలపై పోస్టల్ శాఖ అసిస్టెంట్ సూపరిండెంట్ రంజిత్‌కుమార్ శుక్రవారం మండలంలోని రావికంపాడులో గ్రామస్తులకు అవగాహన కల్పించారు. సిబ్బంది సత్యనారాయణ, రాజేందర్, విజయ్ తదితరులు పాల్గొన్నారు.

హామీలు నెరవేర్చాలని ఆందోళన

లక్ష్మీదేవిపల్లి/పాల్వంచ/ఇల్లెందు రూరల్, ఆగస్టు 2: ఎన్నికల హామీలను నెరవేర్చాలన్న డిమాండుతో సీపీఐ-ఎంఎల్ మాస్‌లైన్ నాయకులు శుక్రవారం లక్ష్మీదేవిపల్లి, పాల్వంచ తహసీల్ కార్యాలయాల ఎదుట ధర్నాలు నిర్వహించారు. ఇల్లెందులో ముఖ్య కార్యకర్తల సమావేశాన్ని రాష్ట్ర కార్యదర్శి ఆవునూరి మధు నిర్వహించారు.

నష్ట పరిహారానికి వినతి

అశ్వారావుపేట టౌన్, ఆగస్టు 2: పెద్దవాగు ప్రాజెక్ట్ వరద బాధితులకు నష్ట పరిహారం ఇవ్వాలని కోరుతూ ఆదివాసీ సేన నాయకులు శుక్రవారం తహసీల్దార్ కృష్ణప్రసాద్‌కు వినతిపత్రం ఇచ్చారు. బాధితులను గుర్తించేందుకు గ్రామ సభలు నిర్వహించాలని కోరారు.

బ్యాగులు, నోట్ పుస్తకాలు పంపిణీ

పాల్వంచ, ఆగస్టు 2: మండలంలోని ప్రభుత్వ పాఠశాలల్లో విద్యార్థులకు స